క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కూనాయవలసలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

తెర్లాం: మండలంలోని కూనాయవలస, ఎం.ఆర్ అగ్రహారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ బి.రాజ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోలతో కలిసి వెళ్లిన ఆమె.. ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలున్నాయా.. లేదా.. ఇంకేమైనా సమస్యలున్నాయా అని తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, ఇప్పటికే కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎక్కడైనా ఏ కేంద్రంలోనైనా ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని బీఎల్‌వోలకు సూచించారు. కార్యక్రమంలో వీఆర్‌వో నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల కోడ్ అమలు



పంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

రాజాం సిటీ: ఎన్నికల కోడ్ పక్కాగా అమలు జరిగేలా చూడాలని ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశమైన ఆయన మాట్లాడుతూ అన్ని సచివాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై నిఘా ఉంచాలన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



రోగి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వైద్యాధికారి సోహినీరాఘవ్

రేగిడి: ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సోహినీ రాఘవ్ కోరారు. మండలంలోని వన్నలి గ్రామంలో 104 అంబులెన్స్ ద్వారా ప్రజలకు బుధవారం వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు కేటాయించిన సంబంధిత వారాల్లోనే 104 వాహనం వస్తుందని, దీనిద్వారా 14 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటు 64 రకాల మందులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్‌ఎల్‌హెచ్‌పీ ప్రియా, ఏఎన్‌ఎం రాజేశ్వరి, సర్పంచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం



రోగి ఆరోగ్యం తనిఖీ చేస్తున్న ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్

రేగిడి: మండలంలోని కొమెర గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద కేంద్రం వైద్యాధికారి సునీల్‌కుమార్.. శిబిరానికి హాజరైన 52 మందికి ఆరోగ్య తనిఖీలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. దీర్ఘకాలిక రోగాలను నయం చేసేందుకు ఆయుర్వేదం చాలా మంచిదని, ప్రతిఒక్కరూ ఈ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాడి లక్షుంనాయుడు, హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా



రేగిడి: పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

బాడంగి: వలంటీర్ల రాజీనామాలు ఇంకా కొనసాగుతున్నాయి. మండలంలోని కోటిపల్లి గ్రామానికి చెందిన 10 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాల్లో 250 మంది వలంటీర్లు ఉండగా, వీరిలో 228 మంది వలంటీర్లు ఇప్పటివరకు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు.

రేగిడి: మండలంలోని సోమరాజుపేటకు చెందిన ఎనిమిది మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీవో శ్యామలా కుమారి తెలిపారు. వారంతా తమ వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేసినట్లు వారు తెలిపారని పంచాయతీ కార్యదర్శి రాంబాబు అన్నారు.

రాజేష్ నామినేషన్‌కు పోటెత్తిన జనం



రాజాంలో ర్యాలీగా నామినేషన్‌కు వెళ్తున్న డాక్టర్ తలే రాజేష్, పక్కనే ఎంపీ బెల్లాన, ఎమ్మెల్సీ విక్రాంత్ తదితరులు

రాజాం/రాజాంసిటీ: వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థిగా తలే రాజేష్ నామినేషన్ ఘట్టం బుధవారం అట్టహాసంగా సాగింది. రాజాం రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. కనుచూపుమేర అశేష జనవాహిని కనిపించింది. ఉదయం బొబ్బిలి రోడ్డులోని పోలిపల్లి పైడితల్లి ఆలయంలో ఆయన ముందుగా పూజలు చేశారు. అనంతరం నామినేషన్‌కు ర్యాలీగా బయలుదేరారు. అప్పటికే ఆ రోడ్డులో కిలోమీటరు మేర వైఎస్సార్ సీపీ అభిమానులు రాజేష్‌తో పాటు ర్యాలీకి సిద్ధమయ్యారు. అక్కడి నుంచి కిలోమీటరు దూరంలోని శ్రీకాకుళం రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఆయన భార్య గాయం మాధవి ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

తరలివచ్చిన అభిమానులు

డాక్టర్ తలే రాజేష్ ఓపెన్ టాప్ వ్యాన్‌పై ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు. అడుగడుగునా మహిళలు తలే రాజేష్‌కు హారతులిచ్చారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో తప్పెట్లగుళ్ల ప్రదర్శన, బిందెల ఆటలు, కోలాటం, కరజాడ డప్పు వాయిద్యాలు అలరించాయి. ఉత్సాహంగా సాగిన నామినేషన్ ఘట్టానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన జనం 50వేలకు దాటి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాజాంలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు.

మద్దతుగా నిలిచిన నాయకులు, పార్టీ శ్రేణులు

తలే రాజేష్ నామినేషన్ ప్రక్రియలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయనకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గురుగుబెల్లి స్వామినాయుడు, రాజాం పట్టణం, రూరల్, రేగిడి, వంగర మండలాల పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, కరణం సుదర్శనరావులు, వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, రాజాం జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, జేసీఎస్ కన్వీనర్లు పాలవలస గోపి, కామోదుల శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, కింజరాపు సురేష్, రాగోలు రమేష్‌నాయుడు, యూత్ అధ్యక్షుడు వంజరాపు విజయ్‌కుమార్, గెడ్డాపు అప్పలనాయుడు, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరకలెత్తిన ఉత్సాహం..

రాజాం/వంగర/రేగిడి/ సంతకవిటి/రాజాం సిటీ: వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ నామినేషన్ కార్యక్రమానికి ఉరకలెత్తిన ఉత్సాహంతో పార్టీ శ్రేణులు, అభిమానులు, మద్దతుదారులు బయలుదేరారు. దారిపొడవునా జై జగన్.. జై.. రాజేష్ నినాదాలతో హోరెత్తించారు. కొంతమంది జగనన్న పాటలకు ఆనందంగా డ్యాన్స్ చేయగా, మరికొంతమంది జెండాలు పట్టుకుని, పార్టీ రంగులు వేసుకుని తమ అభిమానం చాటుకున్నారు.



సంతకవిటి: తలే రాజేష్ నామినేషన్‌కు ర్యాలీగా వెళ్తున్న మండల పార్టీ శ్రేణులు



రాజాం: పోలిపల్లి పైడితల్లి ఆలయంలో పూజలు



రాజాంలో ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగుడు



రాజాం : ర్యాలీలో ఆకట్టుకున్న తప్పెట్లగుళ్ల ప్రదర్శన



రాజాం సిటీ: పొనుగుటివలస నుంచి నామినేషన్‌కు తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ, నేతలు, కార్యకర్తలు



రాజాం సిటీ: హ్యాండ్ మైక్‌తో జగనన్న పాటలకు డ్యాన్స్ చేస్తున్న అభిమాని

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

రేగిడి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, ప్రతిఒక్కరూ ప్రతిరోజూ పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అసిరినాయుడు సూచించారు. బుధవారం మండలంలోని లచ్చారాయపురంలో మహిళలు, కిశోరి బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. రక్తహీనత బారినపడకుండా జాగ్రత్త వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తినాలన్నారు. సమావేశంలో ఏపీఎం టి.మంగమ్మ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో విజయం మాదే..

- విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి



నామినేషన్ అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

రాజాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని, రాజాంలో గెలుపు మాదే, రాష్ట్రంలో గెలుపు మాదేనని పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన నామినేషన్ వేసిన అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. 50 వేల మందికి పైగా జనం తన నామినేషన్‌కు వచ్చారని, వారందరికీ తన కృతజ్ఞతలన్నారు. ఇటీవల చంద్రబాబు రాజాం వచ్చి, కూలీలను కించపరుస్తూ మాట్లాడారని, అతడికి బుద్ధి చెప్పేందుకే స్వచ్ఛందంగా ఇన్ని వేలమంది నామినేషన్‌కు ముందుకు వచ్చారన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆశీర్వాదం, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావుల అండదండలు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, పార్టీ అధ్యక్షుల సలహాలు, సూచనలు ఉపయోగపడుతున్నాయన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం నుంచి పార్టీ గెలుస్తుందనడానికి నిదర్శనంగా ఈ నామినేషన్ కార్యక్రమం నిలుస్తోందన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

- వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రాజాం సిటీ: రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ప్రతిఒక్కరూ ఓటు వేసి, వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కోరారు. బుధవారం రాత్రి స్థానిక పట్టణ పరిధిలోని బుచ్చెంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆ ప్రాంత ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. మే 13 జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్‌కు ఓటు వేసి, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగించుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పిట్టా జగదీష్, కోరాడ రామినాయుడు, నమ్మి పార్వతిరావు, పిట్టా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాజాం సిటీ: బుచ్చెంపేటలో ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్‌కు హారతి ఇచ్చి, ఆశీర్వదిస్తున్న మహిళ

నేడు తెర్లాంలో ఎమ్మెల్యే ప్రచారం

తెర్లాం: మండలంలోని కొల్లివలస, కొరటాం, గొలుగువలస, సతివాడ, ఆమిటి, కవిరాయునివలస గ్రామాల్లో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని పార్టీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా తరలిరావాలని కోరారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



పారాదిలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. స్థానిక పట్టణంలోని మూడో వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తపన అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పారదర్శకంగా ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పక్కాగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల హామీల్లో 99 శాతం హామీలు నెరవేర్చి, జగనన్న రికార్డు సృష్టించారన్నారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ నేతలు చెప్పే మాయ మాటలు నమ్మవద్దన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, పట్టణ ఇన్‌చార్జ్ రేజేటి ఈశ్వరరావు, వార్డు ఇన్‌చార్జ్ గండి నక్షత్ర తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం మండలంలోని బంకురువలస, పారాది, గొర్లె సీతారాంపురం, భోజరాజపురం, మెట్టవలస, కాశిందొరవలస, నారాయణప్పవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తరావెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ గొర్లె తిరుపతిరావు, సర్పంచ్‌లు నానేశ్వరి, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: మండలంలోని పారాది, మెట్టవలస, బంకురువలస, భోజరాజపురం, కాశిందొరవలస, నారాయణప్పవలస గ్రామాల్లో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా రికార్డుల నిర్వహణ



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

రాజాం సిటీ: రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. మండలంలోని సోపేరు గ్రామ సచివాలయాన్ని ఆయన బుధవారం సందర్శించి, అక్కడి రికార్డులను పరిశీలించారు. ప్రజాసమస్యలపై సత్వరమే స్పందించాలని, ఎప్పటి సమస్యలు అప్పుడే వీలైనంత వరకు పరిష్కరించాలని తెలిపారు. వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సామాజిక న్యాయం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: వైఎస్సార్ సీపీతోనే సామాజిక న్యాయం సాధ్యమని బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఎమ్మెల్యే తరఫున ప్రచారం నిర్వహించేందుకు కొప్పుల వెలమ సంఘ నాయకులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రచార రథాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు జెండా ఊపి, బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజులకు, రైతుబిడ్డకు మధ్య జరిగే పోటీలో రైతుబిడ్డను గెలిపించుకోవాలన్నారు. కొప్పుల వెలమలు అత్యధికంగా ఉన్న నియోజకవర్గంలో శంబంగిని గెలిపించుకుని, మరోసారి బీసీల సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో కొప్పుల వెలమ సంఘ నాయకులు మేశాపు శ్రీహరినాయుడు, బలగ సాయికృష్ణ, కర్రి సత్యనారాయణ, రమణయ్య, గొట్టాపు కృష్ణమూర్తి, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ జెండా ఊపి, ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు రూ.300

సంతకవిటి: కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 వేతనం గిట్టుబాటు అవుతుందని ఏపీవో హరనాథరావు అన్నారు. మండలంలోని జావాం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం పరిశీలించిన ఆయన.. వేసవి ఎండల కారణంగా వడదెబ్బ బారినపడకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. ఎండ తక్కువగా ఉన్న సమయంలో పని చేసుకోవాలని, పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలన్నారు.

ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



తెర్లాం: కుమ్మరిపేటలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు, తదితరులు



బాడంగి: డొంకినవలస రైల్వేస్టేషన్ పరిధిలో జిల్లా జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్ ఎన్నికల ప్రచారం



తెర్లాం: పణుకువలసలో ఎన్నికల ప్రచారంలో మండల జేసీఎస్ కన్వీనర్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ



బొబ్బిలిలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ మహిళా నేతలు



రేగిడి: కందిశలో వైఎస్సార్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



రామభద్రపురం: మామిడివలసలో ఎంపీపీ లక్షణరావు ఎన్నికల ప్రచారం

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. బుధవారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ప్రజాప్రభుత్వమైన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. –సాక్షి నెట్‌వర్క్.